మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 08-07-2025 | సంపుటి : 14 | సంచిక :33 | పేజీలు :8 | వెల : 3 |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 08-07-2025 | Volume :14 | Issue:33 | Pages:8 | Cost 3/ |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## బ్రిక్స్ ప్రసంగంలో మోదీ



రియో డి జనీరో: అత్యాధునిక సాంకేతిక పరికరాల తయారీలో కీలకమైన ఖనిజాలను ఏ దేశం స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోకుండా, ఇతరులపై ఆయుధాలుగా ఉపయోగించుకునే పరిస్థితి రాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఖనిజాల సరఫరా గొలుసులను ఏర్పాటు చేసుకునేందుకు సభ్యదేశాలు కలిసికట్టుగా కృషిచేయాలని బ్రెజిల్‌లోని రియో డి జనీరో నగరంలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని పిలుపునిచ్చారు. క్రిటికల్ మినరల్స్ రంగంలో చైనా అధిపత్యం పెరుగుతుండటాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది బ్రిక్స్ అధ్యక్ష స్థానంలో భారత్ మానవతా విధానాలకు కీలక ప్రాధాన్యమిస్తుందని మోదీ చెప్పారు. బ్రిక్స్‌ను.. బిల్డింగ్ రీసీలియన్స్ అండ్ ఇన్నొవేషన్ ఫర్ కొవాపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ అనే కొత్త రూపంలో పునర్నిర్వచించేందుకు తాము కృషి చేస్తామని చెప్పారు. జి-20 చైర్మన్‌షిప్ తీసుకున్నప్పుడు ఏవిధంగా ఎజెండాలో గ్లోబల్ సౌత్ అంశాలకు ప్రాధాన్యతనిచ్చామో బ్రిక్స్ సదస్సులోనూ దానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.

2లో

# ఢిల్లీలో సీఎం బిజీ బిజీ

## కేంద్ర మంత్రికి వినతి పత్రం



న్యూఢిల్లీ, జులై 08: న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ అవుతున్నారు. అందులోభాగంగా మంగళవారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా

కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## అక్బరుద్దీన్ కాలేజీకి నోటీసులు ఇవ్వరేం?

### గరీబోళ్ల ఇళ్ల మీదకే హైడ్రాను పంపిస్తారా: సంజయ్

జగిత్యాల, జూలై 8పాతబస్తీ సల్కం చెరువు భూమిలో అక్రమంగా నిర్మించిన అక్బరుద్దీన్ కాలేజీ జోలికి వెళ్లబోమని, ఒకవేళ చర్యలు తీసుకుంటే అన్యాయం జరుగుతుందని హైడ్రా కమిషనర్ చెప్పడం మూర?త్వమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమా..? సంబంధిత అధికారి నిర్ణయమా..? స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అక్బరుద్దీన్ ఒవైసీకి కొమ్ములున్నాయా..? ఎందుకు మినహాయింపు ఇవ్వాలి..? అని ప్రశ్నించారు. సోమవారం జగిత్యాల జిల్లా భీమారం మండలం వెంకట్రావుపేటలో సంజయ్ మీడియాతో మాట్లాడారు. మూసీ పరీవాహక ప్రాంతంలో గుడిసెలు, చిన్న ఇళ్లు కట్టుకుని జీవిస్తున్న వేలాది మంది పేదల నివాసాలను ప్రభుత్వం కూల్చివేసిందని.. వాళ్లు మనుషులు కాదా..? వాళ్ల ప్రాణాలకు విలువ లేదా..? అని నిలదీశారు. అక్బరుద్దీన్ కాలేజీ భవనానికి నోటీసులెందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములను కబ్జా చేసిన వారికి మద్దతు పలుకుతున్నారని మండిపడ్డారు. తీవ్రవాదులతో సంబంధాలున్న వాళ్లకు ఉద్యోగాలిస్తుంటే వత్తాసు పలుకుతారని.. ఇదేం పద్ధతి అని నిలదీశారు. ఒవైసీ ఆస్తులు, అరాచకాలకు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా..? వాళ్లు ఏమైనా కబ్జాలు చేయొచ్చా..? సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని సంజయ్ డిమాండ్ చేశారు.



# రేవంత్ ఇంటికైనా వెళ్తా..

## కేటీఆర్ సంచలన కామెంట్స్



తెలంగాణలో రాజకీయాలు వేడెక్కాయి. రైతులకు 9రోజుల్లో రూ.9వేల కోట్లు వేశామని.. రైతు సంక్షేమంపై బీఆర్ఎస్, బీజేపీ దమ్ముంటే చర్చకు రావాలంటూ తొలుత సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. సవాల్‌కు సిద్ధమని ఇవాళ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌కు రావాలంటూ ప్రతిసవాల్ విసిరారు. చెప్పినట్లుగానే కేటీఆర్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌కు వెళ్లారు. అయితే సీఎం ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. రాష్ట్రాభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించి కేంద్రమంత్రులను కలుస్తున్నారు. సీఎం ఢిల్లీలో ఉంటే మంత్రులైనా చర్చకు రావాలని కేటీఆర్ అన్నారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదన్నారు. “రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించి చెప్పిన టైమ్‌కు ప్రెస్ క్లబ్‌కు వచ్చాం. కనీసం మంత్రులైనా వస్తారనుకున్నా.. కానీ ఎవరు రాలేదు” అని కేటీఆర్ విమర్శించారు. రైతులపై సీఎం, మంత్రులకు గౌరవం లేదన్నారు. రైతుల సంక్షేమంపై రేవంత్ అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే 600మందికి పైగా రైతులకు రైతు బంధు రాలేదన్నారు. రైతుల మరణాల లిస్టు కూడా రెడీగా ఉందని చెప్పారు. రైతుల సంక్షేమంపై చర్చించడానికి రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని అన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌కు కేటీఆర్ మరో సవాల్ విసిరారు. “సీఎం చర్చ ఎక్కడ పెట్టినా ఒకే. చర్చ కోసం అవసరమైతే రేవంత్ తన ఇంటికి రమ్మన్నా వెళ్తా. చర్చించే సత్తా లేకపోతే మరోసారి సవాళ్లు విసరొద్దు” అని కేటీఆర్ అన్నారు. దమ్ముంటే రేవంత్ చర్చకు రావాలి.. లేదా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ంవంత్ రెడ్డి హామీలు అమలుచేయకుండా రంకెలు వేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు పక్కా అమలు చేస్తామంటూ బాండ్ పేపర్లు రాసిచ్చారు.. ఇప్పుడు అవి ఎటుపోయాయంటూ ప్రశ్నించారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణను సాధిస్తే.. రేవంత్ పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు ఢిల్లీకి తరలిపోతున్నాయని ఆరోపించారు. ఎరువుల బస్తాల కోసం రేవంత్ ఢిల్లీ వెళ్లలేదని.. ఢిల్లీ పెద్దల కోసం ఏం బస్తాలు తీసుకెళ్లారో అందరికీ తెలునని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే అణిచివేతలు, అక్రమ కేసులు అన్న కేటీఆర్.. కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

2లో

## మహిళలకు అదిరిపోయే శుభవార్త..

## చంద్రబాబు సంచలన ప్రకటన..





ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత బస్సు ప్రయాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడి నుంచి ఎక్కడి వరకు మహిళలు ప్రయాణించవచ్చో.. కూడా చంద్రబాబు ఫుల్ క్లారిటీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా టీడీపీ %-% బీజేపీ %-% జనసేన కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇస్తామని హామీనిచ్చింది. దీంతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీఏ సర్కార్ ఈ స్కీమ్‌పై కసరత్తు చేస్తూ వస్తోంది.. మహిళలకు ఉచిత బస్సు పథకాలను అమలు చేస్తోన్న కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ఏపీ మంత్రులు, అధికారులు పర్యటించి ఇప్పటికే పూర్తి వివరాలు సేకరించారు.. అంతేకాకుండా.. ఏపీలో కూడా అమలు చేసేందుకు చంద్రబాబు సర్కార్ ఇప్పటికే ఏర్పాట్లు చేసింది.. వచ్చే నెలలో ఉచిత

2లో

## 14 దేశాలకు ట్రంప్ లేఖలు

ఇంటర్నెట్ డెస్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వాణిజ్య యుద్ధానికి దిగారు. అమెరికా ఉత్పత్తుల దిగుమతులకు అడ్డంకులు తొలగించాలని పలు దేశాలను డిమాండ్ చేశారు. అమెరికాలో తయారీని పెంచాలని కూడా తేల్చి చెప్పారు. ఈ డీల్‌కు అంగీకరించకపోతే భారీ సుంకాలు తప్పవంటూ 14 దేశాలకు లేఖలు రాశారు. ఆయా దేశాల నుంచి అమెరికా దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం నుంచి 40 శాతం వరకూ సుంకాలను విధిస్తామని వార్నింగ్ ఇచ్చారు. తమ వాణిజ్య డిమాండ్స్‌కు అంగీకరించని దేశాలపై ఆగస్టు 1 నుంచి సుంకాల వడ్డన ఉంటుందని తేల్చి చెప్పారు.తన లేఖల్లో డెడ్‌లైన్ గురించి ప్రస్తావించినప్పటికీ ఈ విషయంలో మరిన్ని చర్చలకు సుముఖంగానే ఉన్నామని ట్రంప్ పేర్కొన్నారు. ఆగస్టు 1 డెడ్‌లైన్ కచ్చితమైనదేమీ కాదని వెల్లడించారు. చర్చలకు వీలు కల్పించేలా ఈ గడువును మరింత పొడిగించేందుకు కూడా రెడీ అని అన్నారు. అమెరికా ఉత్పత్తులపై ఆంక్షలు తొలగించే దేశాలపై సుంకాలు మరింతగా తగ్గించే అవకాశం కూడా ఉందని అన్నారు. యూఎస్ కేవలం న్యాయమైన, సమతౌల్యమైన వాణిజ్యాన్ని మాత్రమే కోరుకుంటోందని చెప్పిన ట్రంప్.. తన అభీష్టానికి ఎదురెళితే మాత్రం మరింత సుంకాల వడ్డన తప్పదని కూడా హెచ్చరించారు.



## రాష్ట్రపతుల పేర్లు తప్పుగా పలికిన ఖర్గే..

## క్షమాపణకు బీజేపీ డిమాండ్



రాయ్‌పూర్: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యలు మరోసారి రాజకీయ దూమారం రేపాయి. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పబ్లిక్ ర్యాలీలో ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పేర్లను తప్పుగా ఉచ్చరించడం వివాదానికి కారణమైంది. దీనిపై వెంటనే స్పందించిన బీజేపీ.. ఖర్గే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. రాయ్‌పూర్‌లోని సైన్స్ గ్రౌండ్‌లో మంగళవారంనాడు జరిగిన పార్టీ కార్యక్రమంలో ఖర్గే పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేరును ‘ముర్మ జీ’ అంటూ సంబోధించారు. అయితే వెంటనే దానిని సవరించుకుని ‘ముర్ము’ అని పలికారు. ఆ తర్వాత కొద్ది సేపటికే ఆయన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను ‘కోవిడ్’గా సంబోధించడం మరోసారి విమర్శలకు దారితీసింది ఛత్తీస్‌గఢ్‌లో పెద్ద సంఖ్యలో చెట్లను కూల్చివేయడంపై ఖర్గే తన ప్రసంగంలో ఆందోళన వ్యక్తం

2లో

## బ్రిక్స్ ప్రసంగంలో మోదీ

ప్రజలే కేంద్ర బిందువుగా మానవతా విధానాలకు తొలి ప్రాధాన్యమిస్తామని చెప్పారు. కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)పై మోదీ మాట్లాడుతూ, మానవతా విలువలు, సామర్థ్యాల పెంపునకు ఇదొక సాధనంగా ఇండియా నమ్ముతుందన్నారు. 'ఏఐ ఫర్ ఆల్' అనే మంత్రంతో ముందుకు వెళ్తున్నామని, అనేక రంగాల్లో ఏఐని సమర్థవంతంగా భారత్ ఉపయోగించుకుంటోందని చెప్పారు. వచ్చే ఏడాది భారత్ లో 'ఏఐ ఇంపాక్ట్' సదస్సును నిర్వహిస్తామన్నారు. బ్రిక్స్ సందర్భంగా క్యూబా అధ్యక్షుడు మియో డియోజ్ కనెల్ బెర్ముడెజ్, మలేసియా ప్రధానమంత్రి అన్వర్ బిన్ ఇబ్రహీం, ఉరుగ్వే అధ్యక్షుడు యమందు ఓర్సి, బొలీవియా అధ్యక్షుడు లూయిస్ ఆల్బెర్టో ఆర్స్ కాటకోరాలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యారు.

## రేవంత్ ఇంటికైనా వెళ్తా.. కేటీఆర్ సంచలన కామెంట్స్

అసెంబ్లీకి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
మరోవైపు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లారు. రైతు సంక్షేమంపై అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్ధమని ప్రకటించారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామన్నారు. అసెంబ్లీకి రమ్మంటే బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారని విమర్శించారు. రైతుల సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ పెట్టాలని కేసీఆర్ లేఖ రాస్తే పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. కేటీఆర్ ముందు కేసీఆర్‌తో లేఖ రాయించాలని సూచించారు.

## మహిళలకు అద్దిరిపోయే శుభవార్త..

బస్సు పథకాన్ని క్షేత్ర స్థాయిలో అమల్లోకి తీసుకువచ్చేందుకు సన్నాహాలను ప్రారంభించింది.కాగా.. మంగళవారం శ్రీశైలంలో పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు.. సున్నిపెంటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ ఆగస్టు 15వ తేదీ నుంచి ఫ్రీ బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు.. ఏ జిల్లాకు చెందిన మహిళలు ఆ జిల్లా వరకే ఉచితంగా ప్రయాణం చేయవచ్చని స్పష్టంచేశారు. జిల్లాలో ఎక్కడ తిరగాలన్నా ఆడబిడ్డలు ఫ్రీగా ప్రయాణం చేయొచ్చని.. ఒక్కరూపాయి కూడా అవసరం లేదని స్పష్టంచేశారు.

## రాష్ట్రపతుల పేర్లు తప్పుగా పలికిన ఖర్గే.. క్షమాపణకు బీజేపీ డిమాండ్

చేశారు. బీజేపీ తన ఇండస్ట్రియల్ మిత్రులతో కలిసి గిరిజనుల భూములు లాక్కుంటోందని, సహజ వనరులను ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. జల్, జంగిల్, జమీన్‌ను పరిరక్షించుకునేందుకు మనమంతా ఐక్యంగా నిలబడాల్సిన అవసరముందని చెప్పారు. 'వాళ్లు (బీజేపీ) ముర్మ (ద్రౌపది ముర్ము)ను రాష్ట్రపతిగా, (రామ్‌నాథ్) కోవిడ్ (కోవింద్)ను రాష్ట్రపతిగా చేసామని చెప్పుకుంటారు. కానీ ఎందుకు? మన అడవులు, నీళ్లు, భూములను దొంగిలించేందుకు. ఇవాళ వాటిని అదానీ, అంబానీ వంటి వాళ్లు ఆక్రమించుకుంటున్నారు' అని ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌పై ఖర్గే అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం ద్వారా వారిని అవమానించారని బీజేపీ మండిపడింది. తక్షణం ఖర్గే, కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. దీనిపై బీజేపీ జాతీయ ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ, రాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం ద్వారా దళిత, ఆదివాసీ, రాజ్యాంగ వ్యతిరేక భావజాలాన్ని కాంగ్రెస్ చాటుకుందని విమర్శించారు. రామ్‌నాథ్ కోవింద్‌ను కోవిడ్ అని, ద్రౌపది ముర్మును ముర్మాజీ అని, ల్యాండ్ మాఫియా అని, ఆస్తులు, అడవులు లాక్కొనేందుకు ఆమె రాష్ట్రపతి అయ్యారనే విధంగా ఖర్గే ఆరోపణలు చేశారని తప్పుపట్టారు. కాంగ్రెస్, ఖర్గే తక్షణం క్షమాపణ చెప్పాలని, లేకుంటే ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుందని అన్నారు. ఖర్గే కాంగ్రెస్ పార్టీ రిమోట్ కంట్రోల్ జాతీయ అధ్యక్షుడని, పార్టీ నేత రాహుల్ గాంధీ తరపున ఖర్గే ఇలాంటి అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని భాటియా విమర్శించారు.

## ఘనంగా వర్ధమాన హీరో సందీప్ అశ్వ జన్మదిన వేడుకలు

**ఉప్పల్, జూలై 8 ( నమస్తే హైదరాబాద్ ):** సినీ వర్ధమాన యువ హీరో సందీప్ అశ్వ జన్మదిన వేడుకలు మంగళవారం హబ్సిగూడ లో సందీప్ అశ్వ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జెసిబి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించిన అనంతరం సందీప్ అశ్వను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సందీప్ అశ్వ భవిష్యత్తులో నెంబర్ వన్ హీరోగా ఎదుగుతాడు అనడంలో సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర నరసింహ, అరటికాయల భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# దేవేందర్ నగర్ కు ప్రైమరీ స్కూల్ మంజూరు

–సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాలనీవాసుల పాలాభిషేకం

కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు





**ఉప్పల్, జూలై 8 ( నమస్తే హైదరాబాద్ )**
ఉప్పల్ డివిజన్ లోని దేవేందర్ నగర్ నగర్ కాలనీకి ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ మంజూరు అయింది. దీంతో కాలనీవాసులు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఉప్పల్ డివిజన్ దేవేందర్ నగర్ కాలనీకి అందుబాటులో ప్రభుత్వ స్కూళ్లు లేవు. ఇదే విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రైమరీ స్కూల్ ను మంజూరు చేయించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు,దేవేందర్ నగర్ కాలనీ వాసులు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రఫీక్, లూకాస్, ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, అలీం, వెంకట్ రెడ్డి, గరిక సుధాకర్, ఎం.జంగయ్య, సందీప్, భాస్కర్, శగా శ్రీధర్, జంగయ్య, సతీష్ గౌడ్, జి. స్వామి, కి. స్వామి, నాగమల్లయ్య, శంకర్ గౌడ్, రాములు, గణేష్, అశోక్, సుధాకర్, మధు, ప్రశాంత్, సునీత, మధు నాయక్, లక్ష్మణ్, ఆదిల్, అక్రమ్, నజీమ్, లత,తదితరులు పాల్గొన్నారు.


# దేవేందర్ నగర్ కు ప్రైమరీ స్కూల్ మంజూరు







–సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాలనీవాసుల పాలాభిషేకం

యకార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు

**ఉప్పల్, జూలై 8 ( నమస్తే హైదరాబాద్ )**
ఉప్పల్ డివిజన్ లోని దేవేందర్ నగర్ నగర్ కాలనీకి ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ మంజూరు అయింది. దీంతో కాలనీవాసులు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఉప్పల్ డివిజన్ దేవేందర్ నగర్ కాలనీకి అందుబాటులో ప్రభుత్వ స్కూళ్లు లేవు. ఇదే విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రైమరీ స్కూల్ ను మంజూరు చేయించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు,దేవేందర్ నగర్ కాలనీ వాసులు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రఫీక్, లూకాస్, ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, అలీం, వెంకట్ రెడ్డి, గరిక సుధాకర్, ఎం.జంగయ్య, సందీప్, భాస్కర్, శగా శ్రీధర్, జంగయ్య, సతీష్ గౌడ్, జి. స్వామి, కి. స్వామి, నాగమల్లయ్య, శంకర్ గౌడ్, రాములు, గణేష్, అశోక్, సుధాకర్, మధు, ప్రశాంత్, సునీత, మధు నాయక్, లక్ష్మణ్, ఆదిల్, అక్రమ్, నజీమ్, లత,తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట వేస్తున్న రేవంతన్నకు కృతజ్ఞతలు

గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, జూలై 8 ( నమస్తే హైదరాబాద్ ):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లాపూర్ డివిజన్ సింగం చెరువు తండాకు ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల శాంక్షన్ చేసినందుకు కృతజ్ఞతగా మల్లాపూర్ డివిజన్ ఎస్ టి. సెల్ అధ్యక్షులు హజ్మీరా మహేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ కృతజ్ఞతా కార్యక్రమానికి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకు విద్య అందాలనే ఉద్దేశంతో పేదలున్న ప్రతి ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల మంజూరు చేసినట్లు తెలిపారు. సింగం చెరువు తండాకు ప్రైమరీ పాఠశాల మంజూరు కావడం శుభపరిణామం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి శ్రీ మందముల పరమేశ్వర్ రెడ్డి లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి , వి ఎస్..ప్రకాష్ రెడ్డి ,వి.శ్రీనివాస్ ,సునీల్ ,సంతోష్ ,రేవంత్ ,జూపల్లి రాజేష్ ,తండా అసోసియేషన్ సభ్యులు బాలు నాయక్,నరేష్ నాయక్,దాము నాయక్,జీతూ నాయక్,వినోద్ నాయక్,శేఖర్ నాయక్,పవన్ నాయక్,వెంకట్ నాయక్,లింగ నాయక్,సాగర్ నాయక్, మహిళలు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**కాజీపేట, జూలై 8 (నమస్తే హైదరాబాద్)** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కడిపికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించి, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్మెట్ట వెంకటరమణా గౌడ్. 45 వ డివిజన్ అధ్యక్షులు సట్ల సదానందం గౌడ్,మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి. మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ కృష్ణ.కర్ర హరీష్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్, నాయకులు అబ్దుల్ సమ్మద్,బస్కె రవి, వర్ధన్నపేట్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బస్కె ప్రణయ్, నాగపూరి రాజయ్య గౌడ్,నర్మెట సుధాకర్ గౌడ్, బత్తిని విజ్జగిరి గౌడ్, దామెరుప్పుల కోటేశ్వర్, పైడిపాల శ్రీనివాస్, లదేళ్ల కుమార్, నర్మెట వేణుగోపాల్ గౌడ్,బుర్ర మధుగౌడ్, డా. శ్రీనివాస్ బుర్ర ప్రభాకర్ గౌడ్, బైరి స్వామి గౌడ్ కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

౧–ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, జూలై 8 ( నమస్తే హైదరాబాద్ )**
ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.
మంగళవారం ఉప్పల్ డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్ లో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు.దేవేందర్ నగర్ కాలనీ లో నెలకొన్న ప్రధాన సమస్య డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్ అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మాణం, వాటర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి. ఎస్. ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు

౧ పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, జూలై 8 ( నమస్తే హైదరాబాద్ ):**
మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా నాచారం చౌరస్తాలో వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నాచారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి.ఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తల మధ్య ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పూలమాలవేసి కేక్ కటింగ్ చేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాజశేఖర్ రెడ్డి గారు ఎన్నో సంస్కరణలు పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంటు,రుణమాఫీ,రైతులకు ఉచిత విద్యుత్తు వంటి పథకాలను అమలు చేశారని గుర్తు చేసుకున్నారు.నేటి తరం నాయకులకు వైయస్ రాజశేఖర రెడ్డి గారి పాలన రోల్ మోడల్ అని అన్నారు. అనంతరం విఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు.
రాజశేఖర్ రెడ్డిని పార్టీలకతీతంగా గుర్తు చేసుకోవడం అభినందనీయమని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, మహిపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, జి.క్రిష్ణా రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, కప్పర సాయి కిరణ్ గౌడ్ , సుధాకర్ రెడ్డి, రఘు, సునీల్ రెడ్డి, రమేష్ గౌడ్, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, సేవాదల్ వెంకటేష్, క్రుపాకర్, రేవంత్, ఫిరోజ్, ప్రవీణ్ గౌడ్, జపాత్, నూతనగంటి రాజు, బాలు, సుజాత, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్ లో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించిన ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**ఉప్పల్, జులై 8 ( నమస్తే హైదరాబాద్ ):** జనహృదయనేత, సంక్షేమ ప్రదాత, ఆపద భగీరథుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా గాంధీభవన్ లో జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బొజ్జ రాఘవరెడ్డి ల ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ.ఎస్. రావు నగర్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవి కుమార్ , రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు, ఐవైసీ మాజీ నేషనల్ కోఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బరంపేట కృష్ణ ముదిరాజ్, పబ్బోజు బిక్షపతి చారి తదితరులు పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళు లర్పించి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అభిమానులున్నారని సంక్షేమం అంటేనే మొదట గుర్తుకు వచ్చేది రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీతో పాటు పేదరిక నిర్మూలనకు కృషి చేసి ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడిగా వైఎస్ నిలిచి పోవడం జరిగిందని, అనేక రాష్ట్రాలలో ప్రస్తుత ముఖ్యమంతులు వైఎస్ అడుగుజాడల్లో నడుస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

## నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు

### ౦ కార్పొరేటర్ కు చీరను బహుకరించిన కాలనీవాసులు



**ఉప్పల్, జూలై 8 ( నమస్తే హైదరాబాద్ )** రాఘవేంద్ర నగర్ లో భూగర్భ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించిన నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ కు మంగళవారం కాలనీవాసులు పెద్ద ఎత్తున కార్పొరేటర్ నివాసానికి వెళ్లి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు. రెండు వారాల క్రితం 35 లక్షల రూపాయల వ్యయంతో నూతన సిమెంటు రోడ్లు వేయించి సమస్యలను పరిష్కరించిన కార్పొరేటర్ కు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కు పూల దండలు శాలువాలతో సత్కరించి. కాలనీ వాసుల గుర్తుగా కార్పొరేటర్ కు చీరను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాచారంలో గడచిన 9 సంవత్సరాలలో 100 కోట్ల కంటే ఎక్కువ నిధులు మంజూరు చేయించి నాచారంలో అభివృద్ధి చేసినట్లు, ఎన్నడూ ఇలాంటి సన్మానం ఎవరు చేయలేదని భావోద్వేగానికి లోనయ్యారు.

కాలనీవాసులు ఇంత పెద్ద సంఖ్యలో సమయం తీసుకుని అభినందించడానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కార్పొరేటర్ దంపతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాస్ ప్రభావతి, ప్రభాకర్ రెడ్డి, సిరాజుద్దీన్, రాజుపాల్ రెడ్డి, నటరాజ్, మోయిన్, బ్రహ్మయ్య, రాజు, కొండల్, చారి, సంతోష్, హమీద్, శ్రీనివాస్, జహంగీర్, ఒబెద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో సూచిక బోర్డు ఏర్పాటు

**పోచారం జులై 8 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ లోని సర్వే నెంబర్ 14 నందు మేడ్చల్ జిల్లా కలెక్టర్, ఘట్కేసర్ తాసిల్దార్ రజిని ఆదేశానుసారం ప్రభుత్వ స్థలంలో రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బందితో కలిసి సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ఆర్ ఐ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, పోచారం మున్సిపల్ సిబ్బంది చక్రధర్, రామ్ కమల్, తదితరులు పాల్గొన్నారు.




## దేవాదుల సృష్టికర్త-అభివృద్ధి ప్రదాత కడియం శ్రీహరి గారికి 74వ జన్మదిన శుభాకాంక్షలు





**హనుమకొండ జూలై 8 నమస్తే హైదరాబాద్** హన్మకొండలో తమ స్వగృహం నందు అంగ రంగ వైభవంగా మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ-శాసనసభ సభ్యులు కడియం శ్రీహరి గారికి కాంగ్రెస్ వేలేరు మండల మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ ఆధ్వర్యంలో గజమాలతో సన్మానించి కేక్ కట్ చేయించారు శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, జుర్రు సంపత్, బొజ్జ సమ్మయ్య,మండల అధ్యక్షులు జెట్టి అరవింద్, ఆరిఫ్, నియోజక వర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ సమీక్షా సమావేశాన్ని విజయవంతం చేయండి

### మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకుబ్ వలి షేక్



**నాగారం నమస్తే హైదరాబాద్: (జూలై 8)**ఈనెల 10వ తారీఖు గురువారం నాడు ఉదయం 11:00 గంటలకు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రెడ్ హౌస్) లో సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని నాగారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకుబ్ వలి షేక్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారు కావున నాగారం మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కార్యదర్శులు, నాయకులు, గ్రామ యూత్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో బైకు ర్యాలీగా పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## లండన్ గడ్డపై బోనాల జాతర వేడుకలు



**వరంగల్ జూలై 8 నమస్తే హైదరాబాద్** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం అయినా బోనాల వేడుకను వరంగల్ ఎన్నారై ఫోరం లండన్ కమిటీ సభ్యులు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా లండన్ లో నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా వరంగల్ ఎన్నారై ఫోరం అధ్యక్షుడు శ్రీధర్ నీల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బోనాల వేడుకను చాలా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఎంతోమంది తెలుగు ప్రజలు ఈ బోనాల వేడుకలు పాల్గొనేటట్టుగా ఏర్పాట్లు చేయడము సాంస్కృతిక కార్యక్రమాలు మరియు మన తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా అయితే బోనాలను జరుపుకుంటాము ఆ లోటును తెలియకుండా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు వరంగల్ ఎన్ఆర్ఐ ఫోరం అనేది గతంలో కూడా చాలా సామాజిక సేవలను నిర్వహించడం జరుగుతుందని వారు పరిధిలో వచ్చిన ఏ సమస్యకైనా వారికి తగినంతలో సహకారం అందిస్తున్నారని ఈ కార్యక్రమాలకు గాను రాజకీయ మరియు లీగల్ గా మరి కొంతమంది ప్రముఖుల సహకారంతో పాటు కమిటీ సభ్యులైన ఫౌండర్ కిరణ్ పసునూరి, జయంత్ వద్దిరాజు ,రమణ సాదినేని వైస్ ప్రెసిడెంట్ ,నాగ ప్రశాంతి జనరల్ సెక్రెటరీ, మేరీ ట్రెజరర్ , కల్పన గై కల్చరల్ సెక్యూరిటీ అండ్ మీడియా కోపరేషన్, ప్రవీణ్ బిట్ల జాయింట్ సెక్రెటరీ, కిరీటి బ్రిస్టల్ కోఆర్డినేటర్ ,యశ్వంత్ నూక ఐటి సెక్రటరీ ,సాయికిరణ్ వర్మ అప్పని స్కాట్లాండ్ కోఆర్డినేటర్, వంశీ మునిగటి మీడియా కోఆర్డినేటర్, వరంగల్ ఎన్ఆర్ఐ ఫోరం కమిటీ సభ్యులు వీరందరి సహాయ సహకారంతో ఈ కార్యక్రమాలన్నీ చేపడుతున్నామని ఆయన తెలిపారు

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, కెపిహెచ్బి కాలనీలోని వైయస్సార్ అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి.రాజేశ్వరరావు పాల్గొని, డా. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల మన్ననలు పొందిన గొప్ప నాయకుడిగా, సామాన్యుల సంక్షేమానికి అహర్నిశలు పనిచేసిన ప్రజానాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు పథకాలు ఇంకా కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపాయని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో శివ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, జివిఎన్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి,జయచంద్ర రెడ్డి, మందుముల సంతోష్ గుప్తా,దుర్గా ప్రసాద్ రావు, ప్రశాంత్ రావు,వైయస్సార్ అభిమానులు, స్థానిక ప్రముఖులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్ధికసాయం

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):**124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ బ్లాక్ నెంబర్ 30లో నివసించే ఎస్.రమణి (15) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డి.వి.జి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. భాస్కర్, ఖలీమ్, పాస్టర్ రమేష్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.





## వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, జులై 8 ( నమస్తే హైదరాబాద్ ):** నాచారం చౌరస్తా లో నాచారం,మల్లాపూర్ కాంగ్రెస్ నేతలతో కలసి వైఎస్ఆర్ జయంతిలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం మందముల పరమేశ్వర్ రెడ్డి నాచారం చౌరస్తా లో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాజశేఖర్ రెడ్డి గారు ఎన్నో సంస్కరణలు పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్ మెంటు,రుణమాఫీ,రైతులకు ఉచిత విద్యుత్తు వంటి పథకాలను అమలు చేశారని గుర్తు చేసుకున్నారు. నేటి తరం నాయకులకు వైయస్ రాజశేఖర రెడ్డి పాలన రోల్ మోడల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్, సినియర్ కాంగ్రెస్ నాయకులు దంతూరి రాజు గౌడ్, పీజీ. సుదర్శన్, నెమలి అనిల్, కోయగూర బాలరాజ్, ప్రభాకర్ రెడ్డి, మెరుపుల బాలరాజ్, ఫసీదుదిన్, ఎస్ వి. కిట్టు నందులల్, మహేష్ నాయక్, మల్లు భాయ్, శైలజ, సోనీ, ఇంతియాజ్, లక్ష్మి, కళావతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు





**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):**ఎమ్మెల్యేగా,ఎంపీగా, ముఖ్యమంత్రిగా దివంగత వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి.రమేష్ పేర్కొన్నారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కేపిహెచ్బి కాలనీ బస్టాండ్ లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బండి.రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి.రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,మరియు బాలాజీ నగర్ హాలో కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో మరియు బాలనగర్ లో నాగిరెడ్డి ఆధ్వర్యంలో అల్లాపూర్ మస్తాన్,రంగారావు ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి బండి రమేష్ నివాళులర్పించారు. వైయస్.రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మెడికల్ క్యాంపు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, %ంషి% సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పేదల గుడిసెలు కూల్చివేయడం దుర్మార్గం : సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి హౌమండలం బసవతారక నగర్ గుడిసె వాసుల ప్రాంతాన్ని మంగళవారం సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సందర్శించారు. కూల్చి వేతలు జరిగిన ప్రాంతంలో పర్యటన చేశారు..గుడిసె వాసులతో కలిసి మాట్లాడారు.. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఈ భూమి తమదనిహౌహౌకోర్టులో గెలిచామంటూ పేదల గుడిసెలు కూల్చివేయడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఇక్కడే నివాసం ఉంటున్న పేదలని అర్ధాంతరంగా ఖాళీ చేయించడం అన్యాయం అని అన్నారు. కొంతమంది బ్రోకర్లు డబ్బు ఆశ చూపి పేదల భూములు లాక్కోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. పేదలకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని హౌఎవరు కూడా భయపడాల్సిన పని లేదని అన్నారు. గుడిసెలు కూల్చిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. హౌముఖ్యమంత్రి ,రెవెన్యూ మంత్రి ,కలెక్టర్ లతో హౌఈ విషయంపై మాట్లాడుతానని అన్నారు .పేదలు ఇక్కడ నివాసం ఖాళీ చేయకుండా ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా భయపడకుండా గుడిసె ప్రాంతంలో నివాసం ఏర్పరుచుకోవాలని పిలుపునిచ్చారు ..ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి యాదయ్య, శేర్లింగంపల్లి జోన్ కార్యదర్శి సి శోభన్ ,నాయకులు డిగ జగదీష్,కె.,కృష్ణ కె.,శ్రీనివాస్ ,వరుణ్, అతిక్ అహ్మద్, కృప,జంగయ్య తదితరులు పాల్గొన్నారు

## తాటికాయల గ్రామంలో ఘనంగా కడియం జన్మదిన వేడుకలు



**ధర్మసాగర్ జూలై 8 (నమస్తే హైదరాబాద్)**స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాస్క రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,కడియం అభిమానుల మధ్య మధ్య కేక్ కట్ చేసి, అరటి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త, మాజీ సర్పంచ్ పెసరు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్క రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కడియం శ్రీహరి నాయకత్వంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుందని కొనియాడారు. ఆయన ప్రజాసేవ, పరిపాలన అనుభవం ప్రతీ పల్లెకు, ప్రతీ ఇంటికి చేరుతుందన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బొల్లెపాక అన్నపూర్ణ కుమార్, గ్రామ శాఖ సెక్రటరీ శివకృష్ణ, సీనియర్ నాయకులు కనుకటి యాదగిరి, తొట్టె సదయ్య, చెల్లోజు రాజు, పెసరు బొందయ్య, నీల రమేష్, యూత్ అధ్యక్షుడు పట్ల మహేష్, నల్ల మొగిలి, చెరుకు రమేష్, నల్ల అశోక్, పెసరు శ్రీనివాస్, పెసరు కుమార్, పట్ల యాకుబ్, బొల్లెపాక ప్రవీణ్, పట్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీర్వాదం తీసుకున్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, జులై 8 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ హిల్స్ కాలనీ లో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారి వారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ హిల్స్ కాలనీవాసులతో కలిసి కల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కుమార్ స్వామి ,అబ్బయ్య, మంగ సుధాకర్ ,నరసింహ గౌడ్, రామచందర్ ,శంకర్ నాయక్ ,రాజ్ కుమార్, కొమురయ్య ,నాగరాజు, ఇతరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అసెంబ్లీని సందర్శించిన మేఘాలయ రాష్ట్ర అసెంబ్లీ బృందం

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మేఘాలయ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ హౌఎమ్మెల్యేల హౌబృందం హౌమంగళవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ని సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ పీఏసీ హౌచైర్మన్ ఆరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే హౌయెన్నం శ్రీనివాస్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నర్సింహా చార్యులు బృందానికి హౌస్వాగతం పలికారు. ఈ సందర్బంగా హౌతెలంగాణ శాసనసభ ,శాసన మండలి మందిరాలను చూపించి హౌవిషయాలను వివరించారు.తదనంతరం శాసనసభలోని కమిటీ హాల్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పీఏసీ హౌచైర్మన్ గాంధీ హౌమాట్లాడుతూ సమావేశంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ విధి విధానాలు కాగ్ నివేదికలపై జరుపుతున్న చర్చల వివరాలు సమీక్షించుకున్నారు. హౌఅసెంబ్లీ సమావేశాల తీరుతెన్నుల గురించి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి రాష్ట్రంలో అమలు చేస్తున్న హౌప్రజా పథకాలు, జరుగుతున్న అభివృద్ధిపై హౌపరస్పరం పీఏసీ హౌచైర్మన్ గాంధీ హౌవివరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, హౌప్రత్యేక రాష్ట్రం ఉద్దేశ్యాలను, హౌతెలంగాణ రాష్ట్ర



అసెంబ్లీ ఔన్నత్యం గురించి మేఘాలయ అసెంబ్లీ సభ్యుల బృందానికి సభ్యులు హౌయెన్నం శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో హౌమేఘాలయ రాష్ట్ర హౌపబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ హౌ చార్లెస్ పిన్గ్రోప్, హౌఎమ్మెల్యేలు శ్రీ లహ్మాన్ రింబుల్, హౌరూపా ఏం. మార్క్తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బల్లలు, ఆఫీసు టేబుల్ అందజేసిన కోమరగౌని వెంకటేష్ గౌడ్,అఖిల్ గౌడ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ఖాజాగూడ గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాలు హౌపాల్గొన్నారు. ఖాజాగూడ కు హౌచెందిన కోమరగౌని హౌశంకర్ గౌడ్ రి జ్ఞాపకార్ధం వారి కుమారుడు వెంకటేష్ గౌడ్ , మనవడు అఖిల్ గౌడ్ హౌపాఠశాలకు బల్లలు,ఆఫీస్ టేబుల్ అందజేశారు. కీర్తిశేషులు శంకర్ గౌడ్ జ్ఞాపకార్థం పాఠశాల ఆవరణలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, అఖిల్ గౌడ్ హౌస్థానిక నేతలు, నాయకులు కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. ప్రభుత్వ పాఠశాలకు బల్లలు, టేబుల్ అందజేసిన అఖిల్ గౌడ్ తన దాతృత్వాన్ని చాటుకోవడం జరిగిందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి రు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హౌగంగాధర్ హౌమాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలన్న ఆలోచన నిజంగా ప్రశంసనీయమైనది అన్నారు. తండ్రి అడుగుజాడల్లో నడుచుకుంటూ సమాజ సేవలో ముందుంటున్న వెంకటేష్ గౌడ్ గారు, తండ్రికి తగిన తనయుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారని కొనియాడారు. విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివితే రానున్న జీవితంలో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకొని చదువుల్లో రాణించి గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బాగా చదివి తల్లిదండ్రుల, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని,ఉన్నత స్థానాలకు ఎదగాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హౌఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు డొనేట్ చేయడానికి దాతలు ముందుకు వస్తే, తాను సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయి బాబా,జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రథమ ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, శ్యామలా, ఉపాధ్యాయులు నరహరి,శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, సుధాకర్, అరుణ్, కిషోర్,నవీన్, ప్రభాకర్, సత్తయ్య, పవిత్రమ్మ, నిర్మలమ్మ,యాదయ్య, ప్రసాద్, తదితరులు హౌపాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి





**హనుమకొండ జూలై 8 నమస్తే హైదరాబాద్** హన్మకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ముఖ్య మంత్రి సహాయం నిధి చెక్కులను లబ్ధిదారులకు 28లక్షల16వేయిల 600 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్య మంత్రి సహాయనిధి అండగా ఉంటుందని పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని కొండా మురళి అన్నారు. పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకొని ఎంతో ఇబ్బందులు పడి బయటకు వచ్చినకా ఆ పేద ప్రజలకు ప్రభుత్వం నుండి సహాయం అందేలా వారికి అండగా ఉండేందుకు గాను హాస్పటల్ అయిన ఖర్చులో 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ఇవ్వడం జరుగుతుంది అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అన్నారు.

## జక్కుల ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**కాజిపేట్ జులై 8 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా కాజిపేట్ మండల కేంద్రం లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు అనంతరం జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్ మాట్లాడుతు మహా నాయకుడు అయన చేసిన 108, 104, ఆరోగ్యం శ్రీ , ఫీ రియంభాస్మెంట్, రైతుల రుణ మాఫీ, ఉచిత కరెంట్ వంటి సేవలను చేసిన ఘనత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆయన ఆశయాలు కొనసాగించాలని కోరారు, మన మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి స్మరించుకుంటూ.. ఈ కార్యక్రమంలో విజయశ్రీ రజాలి 63వ డివిజన్ కార్పొరేటర్ ,సిరి లారెన్స్ మెరుగు రాజయ్య ఆరూరి సాంబయ్య దొంగల కుమార్, జయకర్, అజ్గర్, దువ్వ రాజులూ,కుమ్మరి నాగరాజు,మహిళనాయకురాళు ,, లలిత, రజియా, స్వరూప,పోగుల శ్రీనివాస్, సిల్వేరు మల్లికార్జున్, ఇమ్మడి రవి, గబ్బెట ఎల్లేష్, బొంద్యాలు, శివరాం, బొడ్డు రామ్, ఓజ్జా కరుణాకర్,ఆవుల రాజేష్,నానబోయిన



రవి,బిలాల్,భరత్ (బబ్లు)గాలి సీను (డాన్) ..,మాతాంగ్గి స్వమీ,రాజు, కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ మహిళా నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రజలు పాల్గొని ఘనంగా నిర్వహించుకున్నారు.

## దివంగత సీఎం వైఎస్ఆర్‌కు ఘన నివాళి

జిల్లా కేంద్రంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ చిత్ర పటా నికి ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ అమలు చేసిన 108 ఆరోగ్యశ్రీ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వ్యవసాయానికి ఉచిత కరెం టు, రుణమాఫీ వంటి పథకా లను గుర్తు చేశారు. కార్యక్ర మంలో టీపీసీసీ సభ్యుడు కొలన్ వల్లభ్‌రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ హబీబ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటయ్య, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



## గౌడ్ సంఘాలక దీక్షకు సంఘీభావంగా ఈటల రాజేందర్, వజ్రష్ యాదవ్

**పోచారం జులై 8 ( నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రంల రెవెన్యూ సర్వేనెంబర్ 311, 12,13,24,26 రియల్ ఎస్టేట్ వ్యాపారులు గౌడ వృత్తిదారులకు చెప్పకుండా రాత్రి అధికారుల అండతో 85 తాటి చెట్లను జెసిబి సాయంతో తీసివేసిన సందర్భంగా, మూడు రోజులుగా గౌడ సంఘాలు నాయకులు, దీక్ష చేస్తున్న విషయం విధితమే. 3వ రోజున దీక్షకు సంఘీభావంగా మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్, టిపిసిసి ఉపాధ్యక్షుడు వజ్రాష్ యాదవ్, బిబ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, బిజెపి ఓబిసి అధ్యక్షులు ఆనంద్ గౌడ్, పంజాల శ్రవణ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటి చెట్టులను తీసివేయడం హీనమైన చర్యగా భావించి, గౌడ్ సంఘాలకు చాలా అన్యాయం చేశారని, 85 చెట్లను తీసివేయడం చాలా బాధాకరం, తీసివేసిన చెట్లకు గాను మళ్లీ చెట్లను పునరుద్ధరించాలని, జరిగేవరకు మేము గౌడ సంఘాల అండగా ఉంటామని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి గీత కార్మిక సంఘం అధ్యక్షుడు కట్ట దర్శన్ గౌడ్, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, కార్యదర్శి బైరు పాండు గౌడ్, డైరెక్టర్ కట్ట ఆంజనేయులు గౌడ్, దేశగోని బాలరాజు గౌడ్, పల్లె బాబురావు గౌడ్, బిక్షపతి గౌడ్, ఓరుగంటి వెంకటేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ వై సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపెల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ బూట్లు టై బెల్టు అందజేసిన మాజీ సర్పంచ్



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామంలోని ఏపీ యుపిఎస్ పాఠశాలలో మాజీ సర్పంచ్ కోనేటి సుభాషిని నరసయ్య విద్యార్థులకు సొంత ఖర్చులతో బూట్లులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామారెడ్డి గూడెం ప్రధానోపాధ్యాయులు రాజేందర్ దాత అయినటువంటి కోనేటి సుభాషిని నరసయ్య వారిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే సరైన విద్య ఉందని తెలిపారు. తన సొంత ఖర్చులతో విద్యార్థులకు టైప్ బెల్ట్ మరియు ఐడి కార్డును కూడా అందించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు, ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఉపేంద్ర ఉపాధ్యాయులు ఖిమా, కృష్ణ,కాజా,విద్యార్థుల తల్లిదండ్రులు ,గ్రామస్తులు తదితరులు,పాల్గొన్నారు,

## జీవో నెంబర్ 282 వెంటనే రద్దు చేయాలని జీవో కాపీలు దగ్ధం చేసిన సీఐటీయూ

**ఉప్పల్, జూలై 9 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని తొలగించి పది గంటల పని విధానాన్ని అమలు చేయాలంటూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 282ను తక్షణమే రద్దు చేయాలని ఉప్పల్ సిఐటియు నాయకులు జే వెంకన్న, ఊర్మిళ, ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ లో మంగళవారం జీవో కాపీలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు అనేక పోరాటాలు చికాగో అమెరికా వీరుల త్యాగాల ఫలితంగా ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకోవడం జరిగింది అమరవీరుల సాక్షిగా 10 గంటల పని దినాన్ని తగ్గించేంతవరకు సిఐటియు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, వెంకటేష్, మురళీమోహన్, ఎం.డి. మస్తాన్, దశరథ్, రాజు, బీరయ్య, ఆండాలు, నాగమణి, రేష్మ, పద్మ, విమల, వర్మ, మౌలానా తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా నిర్వహించిన వైయస్సార్ జయంతి వేడుకలు

కాజీపేట జూలై 8 నమస్తే హైదరాబాద్ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులో గల అనాధ పిల్లల అశ్రములో (కరుణలయం సెంటర్)లో స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వస్కుల శ్రీను హాజరై అరటి పండ్ల పంపిణి చేశారు, ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ కార్యకర్త స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంద్ర సందీప్,సినియర్ నాయకులు మునిగాల భిక్షపతీ, సంద్ర భిక్షపతీ, సంద్ర కుమార్, టీ.సారయ్య, బొజ్జ శ్రీను,నమ్మిండ్ల రాజు,తదితరులు పాల్గొన్నారు%

## సీఎం సభకు అధికారులు సమన్వయంతో పని చేయాలి

**తహసిల్దార్ హరి కిషోర్ శర్మ, ఎంపీడీవో కే.మారయ్య**



**నాగారం నమస్తే హైదరాబాద్: (జూలై 8)** ఈనెల 14న తిరుమలగిరిలో నిర్వహించబోయే సీఎం సభను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తహసిల్దార్ హరి కిషోర్ శర్మ, ఎంపీడీవో కే మారయ్య అన్నారు. మంగళవారం నాగారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలన్నారు. సభ సజావుగా సాగడానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, డాక్టర్ నాగరాజు, ఏపీఓ రవి, ఏపీఎం శోభారాణి, పిఆర్ఏఈ కుమారస్వామి, ఐపి ఏ ఈ లు శ్రీకాంత్, హారిక, హౌసింగ్ ఏ ఈ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఏం ఎల్ ఏ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వ్యాఖ్యలు దారుణం ! ఇంటూరి నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :** కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన దిగజారుడు వ్యాఖ్యలను ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.మహిళలపై ఇలాంటి సంస్కారహీన వ్యాఖ్యలు తగవు. ఇటువంటి వ్యవహారాలతో రాజకీయాల్లోకి చెడు సంస్కృతి వస్తుందని తెలిపారు సమాజానికి సేవ చేస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించిన మహిళా నాయకురాలిపై అసభ్యంగా మాట్లాడటం ఆక్షేపణీయమని వ్యాఖ్యానించారు. విపిఆర్ ట్రస్ట్ ద్వారా కోవూరు నియోజకవర్గంలో జరుగుతున్న సేవా కార్యక్రమాల వల్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోంది. ప్రజలంతా వేమిరెడ్డి దంపతుల వెంటే ఉన్నారు. వారు మళ్లీ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డినే గెలిపిస్తారన్న భయంతోనే ప్రసన్న కుమార్ రెడ్డి ఇలా దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నాడు" అని మండిపడ్డారు.ఇది వ్యక్తిగత దూషణ మాత్రమే కాదు. ఇది మహిళల గౌరవంపై జరిగిన దాడి. సమాజంలోని మహిళలు మొత్తం ప్రశాంత్ రెడ్డి కి పక్షాన నిలుస్తుందని తెలిపారు.ప్రసన్న కుమార్ రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలనిలేనిపక్షంలో కోవూరు మహిళలే తగిన బుద్ధి చెబుతారని ఘాటుగా హెచ్చరించారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నంబోనాలు

- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం
-ఘనంగా జిహెచ్ఎంసి కార్మికుల బోనాల వేడుకలు
- హాజరైన కాంగ్రెస్ నేత విహెచ్, డిప్యూటీ మేయర్



**హైదరాబాద్, జూలై 8 ( నమస్తే హైదరాబాద్ ):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఆషాడ మాస బోనాలు చిహ్నంగా నిలిచాయని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయపడ్డారు. జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్బండ్ కట్ట మైసమ్మ దేవాలయం వద్ద బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కోదండరాం మాట్లాడుతూ జిహెచ్ఎంసిలో కార్మికులకు కనీస వేతనాల పెంపుదల ఆవశ్యకత అత్యంత అవసరమని అన్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడుతామని ఆయన కార్మికులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి హనుమంతరావు మాట్లాడుతూ సోనియా గాంధీ నాయకత్వాన రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట



నిలబెట్టుకుంటాడని కార్మికులకు 26వేల వేతనం చేయడానికి సాయి శక్తుల కృషి చేస్తామని అన్నారు. జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ జిహెచ్ఎంసి లోని కార్మిక సంఘాలన్నీ ఐక్యమై సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు భారీ ఎత్తున మహిళా కార్మికులు తరలివచ్చి బోనాలను చెల్లించారు. కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నగర అధ్యక్షుడు ఎం నరసయ్య,, జన సమితి నాయకులు మెరుగు శ్రీనివాస్ యాదవ్ , లక్ష్మిపల్లె వినయ్ ,సలీం పాషా ,అరుణ్ కుమార్, రామచందర్, జైపాల్ రెడ్డి, సుధాకర్, టిఆర్ఎస్ నాయకులు ఎం ఎన్ శ్రీనివాసరావు, బాలకృష్ణ, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ జహీర్ ,ప్రధాన కార్యదర్శి జగదీష్ ఉపాధ్యక్షులు యాదగిరి, ఫయాజ్, బి రాజు జెడి కుమార్, బి అశోక్, టి మురళి, సిహెచ్ కృష్ణ ,భగవత్ రెడ్డి, పరశురాం, వై శివకుమార్, సిహెచ్ సోమయ్య, బి దశరథ్, వరలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏదేశమేగినా..మాతృభూమి, మాతృబాష మన భాద్యత మాగులూరి భానుప్రకాష్



**నమస్తే హైదరాబాద్ :** అమెరికాలో వేలాది మంది సమక్షంలో జరిగిన తానా 24వ మహాసభలు, నాట్స్ 8వ మహాసభలు తెలుగు వారి ఐక్యతను, ప్రగతిని తెలియజేశాయి.. విద్య, ఉపాధి, వ్యాపార రీత్యా తెలుగు వారు దేశం లోపల, విదేశాల్లో ఉన్నా.. మాతృ భూమిపై భాద్యత, మాతృబాష పరిరక్షణపై కార్యనిర్వహణ మన విధి. భాష సాంస్కృతిక సారధిగా, తర తరాల వారధిగా నిలపాల్సిన భాద్యత మనపై ఉంది.. తెలుగు భాషే రాకేపోతే, అర్ధం చేసుకోలేకపోతే మన పిల్లలు తాతలు, అమ్మమ్మలతో ఎలా మాట్లాడగలరు.. వారి ప్రేమ, వాత్సల్యం అనుభూతిని ఎలా పొందగలరు.. అందుకే ఖండాతరాలు దాటినా మాతృబాష తెలుగును కాపాడుకుంటూ పాఠశాల వేదికగా వేలాది మంది పిల్లలకు తెలుగు నేర్పిస్తున్నాం. మాతృభాషను విస్మరించిన ఏ జాతి మనుగడ సాధించలేదు.. దేశ భాషలందు తెలుగు లెస్స అన్న మన శ్రీకృష్ణ దేవరాయలవారి మాటలను ఇకముందూ నిలుపుకుందాం. తెలుగు భాష మన ఆస్తి, అస్తిత్వం. ఈ నాడు తెలుగు రాష్ట్రాల్లో కూడా తెలుగు భాష పరిరక్షణ అవసరం ఉంది.. పదో తరగతి విద్యార్థి కూడా వార్తా పత్రికను స్పష్టంగా చదవలేని పరిస్థితి నెలకొని ఉంది. అందుకే ప్రభుత్వాలు, విద్యావంతులు, మనందరి భాద్యతగా చేయగలిగినంత విధిగా మాతృబాష తెలుగును ముందు తరాలకు అందిద్దాం. అమ్మ భాష ఋణం తీర్చుకుందాం..

## వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కారణం వెంకటేష్



**నమస్తే హైదరాబాద్ :** చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్ దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా చీరాల గడియార స్తంభం సెంటర్ నందుగల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, చీరాల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాలు అధ్యక్షులు, చీరాల నియోజకవర్గం వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, చీరాల టౌన్ అధ్యక్షులు, చీరాల మరియు వేటపాలెం మండల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి ని కలిసిన మాజీ జడ్పిటిసి బుజ్జి మోతిలాల

**ఇద్దరమ్మ ఇండ్ల మంజూరి హామీ పరిశీలించండి**

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ విషయంలో ఇచ్చిన హామీని పరిశీలించాలని పాలకవీడు మాజీ జడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ మంగళవారం రెవెన్యూ హౌసింగ్ మరియు ఐ అండ్ పి ఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి అభ్యర్థించారు. మార్చి 15, 2024 న హుజూర్ నగర్ నియోజకవర్గం లోని పాలకవీడు మండలం బెట్టే తండా లిఫ్ట్ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక ప్రజాప్రతినిధుల అభ్యర్థన మేరకు బెట్టే తండా గ్రామానికి 200 మరియు పాలకవీడు మండలానికి 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేస్తానని ఇచ్చిన హామీని పరిశీలించి వెనుకబడిన మరియు గిరిజన ప్రాంత అభివృద్ధికి సహకరించాలని మంత్రి ఉత్తమ్ సిఫారసు చేసిన లేఖను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందజేసినట్లు తెలిపారు. స్పందించిన మంత్రి పొంగులేటి త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ తెలిపారు.



## వైసిపి వారు నోరు అదుపులో పెట్టుకోవాలి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**నమస్తే హైదరాబాద్ :** వైసిపి వారు నోరు అదుపులో పెట్టుకుని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్,కుప్పం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హెచ్చరించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై చేసిన నీచమైన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కోవూరు నియోజకవర్గంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ప్రజలలో వస్తున్న ఆదరణను చూసి ఓర్చుకోలేక వ్యక్తిగత విమర్శలు చేయడం దిగజారిన సంస్కృతి అని అన్నారు. మహిళలను గౌరవించే సంస్కృతి వైసీపీ వారికి లేదని తల్లిని చెల్లిని గౌరవించలేని వారు ఇతర మహిళలను ఎలా గౌరవిస్తారు అని అన్నారు. గతంలో చేసిన ఇలాంటి నీచమైన వ్యాఖ్యలకు ప్రజలు 11 సీట్లకు పరిమితి చేసినా ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. ఒక మహిళను స్టేజి మీద అవమానిస్తుంటే పక్కన ఉండేవారు పైశాచిక ఆనందం పొందటం వైసీపీ వారి విష సాంస్కృతి కి నిదర్శనం అని అన్నారు. మహిళలను గౌరవించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో మరెవరూ కూడా మహిళలను ఇలా మాట్లాడకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



## అపర భగీరథుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి ఉత్సవం

**నాలుగు తరాలు గుర్తుండి పోయే నాయకుడు వైఎస్ఆర్**

**సంక్షేమ పథకాల ఆరాధ్య దైవం వైఎస్ఆర్**

**మాజీ సర్పంచ్ ఎర్నేని ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ ఆర్ జయంతి**



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణంలో ఆరోగ్యశ్రీ రూపకర్త, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతోత్సవం కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగించినారు.

నాలుగు తరాలు గుర్తుండి పోయే నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట్ రత్నం బాబు అన్నారు. మంగళ వారం మాజీ సీఎం స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పట్టణం లోని వైఎస్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు రెండు రూపాయల కు కిలో బియ్యం,108, ఆరోగ్య శ్రీ,ఫీజ్ రీ అంబరెస్ మెంట్, వృద్ధాప్య, వితంతు వికలాంగుల పింఛన్ లు, ఉచిత విద్యుత్ అమలు చేసి ప్రజల గుండె ల్లో సంక్షేమ పథకాల ఆరాధ్య దైవం గా నిలిచారని వైఎస్ సేవలను స్మరించారు. ప్రపంచం ఉన్నంత కాలం వైఎస్ పేరు శాశ్వతంగా ఉంటుందన్నారు. రైతుల పక్ష పాతి గా నిలిచి వ్యవసాయం పండుగ లా మార్చిన రైతు బంధవుడన్నారు. వైఎస్ ఆశయాలను సాధించాలని పిలుపు నిచ్చారు.

ఈక్రమంలో నాయకులు రావెళ్ల కృష్ణా రావు, చామర్తి బ్రహ్మం నెమ్మది ప్రకాష్, దేవ మణి మైలారి శెట్టి భాస్కర్,గంధం పాండు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రూ7 లక్షల ఎల్ఓసిల లబ్ధిదారుల సీఎం సహాయనిధి అందజేత..

**కావలి శాసనసభ్యులు,దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**





రెండు రోజులు వ్యవధిలోనే 7

**నమస్తే హైదరాబాద్ :** నియోజకవర్గం లో ఇటీవలే అనారోగ్యపాలైన బోగోలు మండలంలోని జక్కేపల్లి గూడూరు గ్రామానికి చెందిన దావులూరి ఉమాదేవి

1 లక్ష రూపాయలు,దగదర్తి మండలంలోని తడకలూరు గ్రామానికి చెందినపేట శివరామయ్య 3 లక్షల 50 వేల రూపాయలు కావలి పట్టణానికి చెందిన తాడిపత్రి రాధిక రు 2 లక్షల 50 వేల రూపాయలు ఎల్ ఓ సిలను ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి మంజూరు చేయించారు. వీరు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కాబట్టి అంత మొత్తం చెల్లించి వైద్యం చేయించుకునే స్తోమత వీరికి లేక స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని ఆశ్రయించడంతో ఆయనత్వరితగతిన స్పందించి సీఎం సహాయ నిధికి అప్లై చేయించి ఆయన చొరవతో వెను వెంటనే ఎల్ ఓ సి ద్వారా 7 లక్షల రూపాయలను ముగ్గురికి అంద జేశారు.అంతేకాకుండా కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యొక్క యోగక్షేమాలను తెలుసుకొని, వైద్యులతో ఆపరేషన్ విజయవంతం చేయాలని వైద్యులను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,కావలి శాసనసభ్యులు,దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిలకు అభినందనలను లబ్ధిదారులు కుటుంబ సభ్యులు తెలియ జేశారు.

# జర్నలిస్టుల సంక్షేమం పట్టని పాలకులు

**నమస్తే హైదరాబాద్ :** కందుకూరు,75 ఏళ్ల స్వాతంత్య్ర భారత దేశంలో నేటికీ వర్కింగ్ జర్నలిస్టులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మనుషులులా కనిపించడం లేదు. వేల సంఖ్యలో ఉన్న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఒక్క సంక్షేమ పథకం ప్రవేశపెట్టలేదంటేనే జర్నలిస్టులంటే ప్రభుత్వాలకు ఏ విధంగా కనిపిస్తున్నారో అర్థమవుతుంది. ప్రభుత్వం ఇచ్చే ఆ ఒక్క ప్రెస్ అక్రిడిటేషన్ పొందాలన్నా 2017 నుంచి నిబంధనలు పూర్తిగా మార్చేశారు. ఆటో, కార్ డ్రైవర్లు, రైతులు, న్యాయవాదులు, మఠాధిపతులు, మసీదు గురువులు, చర్చి ఫాదర్ లు, రజకులు,దర్జీలు క్షురకులు, కూరగాయలు అమ్ముకునే వారికి రోడ్డుపై తోపుడు బండి వ్యాపారాలు చేసుకునేవారికి రాష్ట్ర ప్రభుత్వంలో సంక్షేమ పథకాలున్నాయి ఒక్క జర్నలిస్టుకి తప్ప. విశేషం విచిత్రం ఏంటంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ఈ సంక్షేమ పథకాలు ఎన్నికల మేనిఫెస్టోలు పత్రికలు మీడియాలోనూ ప్రచారం చేసేది మళ్లీ జర్నలిస్టులే. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు అడుగు తీసి అడుగు వేసినా ప్రజల కోసం ఏం చేయాలనుకున్నా వారికి తెలియజేయడం కోసం మళ్లీ జర్నలిస్టులే కావాలి..

కానీ మళ్లీ జర్నలిస్టులకు మాత్రం ఎలాంటి సంక్షేమ పథకాలు వర్తింపచేయకూడదు ప్రభుత్వం ద్వారా ఇచ్చే ప్రెస్ అక్రిడిటేషన్ కు కూడా ఏ స్థానిక పత్రిక, టీవీలు అందుకోలేనన్ని నిబంధనలు ప్రత్యేక జీఓలు మాత్రం అమలు చేయాలి. అదేంటో ఏ ఒక్క జర్నలిస్టుల సంఘం కూడా ఈ విషయాన్ని ప్రభుత్వాల దగ్గర ప్రస్తావించదు. ఎప్పుడూ మీడియాలో ప్రచారాల కోసం చేసే ఉత్తుత్తి ఆందోళనలు తప్ప. ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 55 వేల మందికి పైగా జర్నలిస్టులు పెద్ద పత్రికల దగ్గర నుంచి స్థానిక పత్రికలు, టీవీఛానల్స్ లో పనిచేసే వారుంటే వారి కుటుంబంలోని సభ్యులు ఓటు హక్కు ఉన్నవారు ఎంత మంది ఉంటారో ఒక్కసారి కూడా ఆలోచన చేయడం లేదు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు. ప్రభుత్వం మాత్రం మీడియా సంస్థల ద్వారా లేఖలు ఇస్తే...ముక్కుతూ మూలుగుతూ ఒక్క ప్రెస్ అక్రిడిటేషన్ మాత్రం ఇస్తుంది. దానితో ఉచితంగా బస్సుపాసు మాత్రమే వస్తుంది.

అదీ కూడా రద్దీ సమయంలో కండక్టర్లే క్రిందికి దించేస్తూ ఉంటారు.

ఈ విషయం తెలిసినా అధికారులూ ఏమీ అనరు. ఎందుకంటే జర్నలిస్టులంటే బాగా సంపాదించేవారని ఒక ప్రగాఢ నమ్మకం ఒకటి ఏడ్చిచచ్చింది.

చాలా రాజకీయ పార్టీలు అధికారం కోల్పోయిన తరువాత కూడా అదే ప్రెస్, మీడియా, జర్నలిస్టులు అవసరం పడతారు. ట్వంటీస్ కు వచ్చిన తరువాత చాలా రాజకీయపార్టీలు సొంతంగానే మీడియా సంస్థలు ఏర్పాటు చేసుకున్నాయి. ఎన్నిచేసుకున్నా.. పార్టీల్లో నాయకులు వచ్చి పనిచేయరు కదా.. మళ్లీ అక్కడ కూడా వర్కింగ్ జర్నలిస్టులు లేకపోతే మీడియా సంస్థలు నడవవు.

ఏం జరుగుతుందో ఏ విషయాన్ని తెలియజెప్పాలనుకున్నామో మళ్లీ జర్నలిస్టుల ద్వారానే చేయాలి.

అలా చేసిన సందర్భంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చినా.. మళ్లీ అదే నిరంకుశత్వం. బయట మీడియాని తొక్కేయాలి. సొంత మీడియాని అభివృద్ధి చేసుకోవాలి, ఆస్తులు సంపాదించాలనే తత్వం.

ఈ నేపథ్యంలో సమిధలువుతున్నది జర్నలిస్టులు మాత్రమే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జర్నలిస్టుల కోసం మొసలి కన్నీరు కార్చే రాజకీయ పార్టీలన్నీ అధికారంలోకి వచ్చిన తరువాత నియంతలా వ్యవహరించడం రివాజుగా మారిపోతూ వస్తున్నది. ఇన్నేళ్ల కాలంలో జర్నలిస్టుల కోసం ఒక్క సంక్షేమ పథకం ఏ రాజకీయపార్టీ అయినా తన మేనిఫెస్టోలో పొందుపరిచిందా అనే విషయ%శీ% ఎప్పుడూ కనిపించదు.

అదేంటి హెల్త్ కార్డులు ఇస్తున్నారు కదా అంటే.. సాధారణ ప్రజలకు ఇచ్చే కార్డులకంటే రెండు మూడు రోగాలు పెంచి స్కీములో సగం డబ్బులు కట్టించుకొని కార్డులిస్తున్నారు. అవి ఎప్పుడు పనిచేస్తాయో.. వాటిని ప్రైవేటు ఆసుపత్రుల వాళ్లు ఎప్పుడు ఆపేస్తారో తెలీదు. కేంద్రం ఇచ్చే ఒకేఒక్క సదుపాయం 50శాతం రిబేటుతో ఇచ్చే రైల్వే పాసు. అది రిబేటు స్కీములు వర్తింపచేయలేమని చెప్పి కోవిడ్ కి ముందే తొలగించేసింది. రాష్ట్రప్రభుత్వం కూడా యాక్సిడెంటల్ ఇన్స్యూరెన్స్ తొలగించేసింది. జర్నలిస్టుల సంక్షేమ నిధిని రద్దు చేసేసింది. బీపీఎల్ ఫ్యామిలీలకు ఇచ్చే ఇంటి స్థలం కూడా 2015 నుంచి ఇవ్వడమే మానేసింది. 60ఏళ్లపాటు సేవలు అందించిన జర్నలిస్టులకు కనీసం పించను అందించాలనే ఆలోచన కూడా ప్రభుత్వాలకి రాలేదు. కానీ ఓట్లేసిన ప్రజలకు 60ఏళ్లు దాటిన వారికి మాత్రం ప్రతీనెల రూ.4వేలు పెన్షన్ ఇస్తోంది. వాళ్లకి ఇవ్వడం తప్పుకాదు. ప్రభుత్వాల కోసం పనిచేసే జర్నలిస్టులకు ఎందుకు ఇవ్వడం లేదనేదే ఇక్కడ ప్రశ్న. కనీసం

ఆ తరహా పించనుకి కూడా జర్నలిస్టులు నోచుకోలేపోతే సమాజంలో నాల్గవ స్థంభంగా జర్నలిస్టులకు ప్రభుత్వాలు ఇచ్చే విలువ ఏంటో నేటికీ జర్నలిస్టులకు అర్థం కావడం లేదు.

మాకేటి సిగ్గు అన్నట్టుగానే వ్యవహరిస్తూ.ల మళ్లీ ఆహా ఓహో అంటూ ఉదయం లేచిన దగ్గర నుంచి అదే కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల కోసం కీర్తిస్తూ పొగుడుతూ వార్తలు రాస్తున్నాం. ఇదే వాళ్లకి జర్నలిస్టుల విషయంలో చులకనైంది. మనం పథకాలు ఇచ్చినా ఇవ్వకపోయినా మీడియాని తొక్కేయాలని చూసినా సోషల్ మీడియాను పెంచుకోవాలని చూసినా జర్నలిస్టుల నుంచి అందునా జర్నలిస్టుల సంఘాల నుంచి వ్యతిరేకత రాలేదూ అంటే జర్నలిస్టులకు ఏమీ చేయాల్సిన పనిలేదు ఒక్క స్కీము కోసం ఆలోచించాల్సిన అవసరం లేదనే నమ్మకానికి వచ్చేశాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. ఇంత జరుగుతున్నా.. ఇలాంటి వార్తలు చదువున్న సమయంలో కూడా జర్నలిస్టులన్నవాళ్లు వీటిని చదివి.. ఓహో మన సమస్యల కోసం ఈరోజు భలే వార్త వచ్చిందనుకుని మురిసి పోయి.. మళ్లీ అదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కోసం వార్తలు రాయడానికి ఉదయాన్నే లేచి

మళ్లీ వెళ్లిపోతాం. అదే కదా జర్నలిస్టు అంటే.. ఇక జర్నలిస్టుల కోసం ప్రభుత్వాలు ఎందుకు ఆలోచిస్తాయి.. కాదాంటారా..? ఎపుడైనా ప్రజాప్రతినిధులనైనా జర్నలిస్టులు మనుషుల్లా కనిపించలేదా..? కనీసం ఒక్క సంక్షేమ పథకం అయినా జర్నలిస్టుల కోసం ప్రవేశాపెట్టారా అని అడిగే ధైర్యం ఉందా అంటే.. ఆ ఒక్కటీ అడక్కు అంటారు..! అందుకే జర్నలిజం వర్ధిల్లాలి.. జర్నలిస్టులు జర్నలిస్టులుగానే ఉండిపోవాలి.. మన సమస్యలపై ప్రభుత్వాలు ప్రచారం చేసుకోవాలి.. కొన్ని రాజకీయపార్టీల వలన మీడియా పాతాళానికి తొక్కేయబడాలి.. జర్నలిస్టుకి భవిష్యత్తులో ఒక్క పథకం కాదు కదా మరేమీ అందకూడదు, దానికోసం ఏ జర్నలిస్టు సంఘంమూ పాలకులను అడగకూడదు.

అదీ విషయం...!



## మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారి 76వ జన్మదినోత్సవం పురస్కరించుకొని సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త

**నమస్తే హైదరాబాద్ :** డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డిలిగారితో 22వ వార్డ్ వైఎస్ఆర్సిపి నాయకులు తాళ్ల కళ్యాణ్ టౌన్ ప్రెసిడెంట్ సహేర మౌలాలి ఇతర నాయకులు కార్యకర్తలతో కలిసి సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు
రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు



**నమస్తే హైదరాబాద్ :** కందుకూరు, మండలములోని పాలూరు, వెూపాడు గ్రామాలలోపొలంపిలుస్తోంది కార్యక్రమ%శీ% మంగళవారం జరిగింది. మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం మాట్లాడుతూ
వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టే విత్తనాల పంపిణీ, మట్టి నమూనాల పరీక్ష మరియు యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమాల గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు త్వరలో పెట్టుబడి సాయం ప్రభుత్వం నుంచి అందనున్నట్లు తెలిపారు. ఉద్యానశాఖ అధికారి జ్యోతి, వారి శాఖ పరంగా అందే వివిధ రకాల సేవలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ పాఠశాల అధ్యాపకులు విశాల్, గ్రామ వ్యవసాయ సహాయకులు , రైతులు పాల్గొన్నారు.

## ఏపీ ని అగ్రస్థానంలో నిలపడమే స్వర్ణాంధ్ర 2047 విజన్: ప్రభుత్వ చీఫ్ విప్ జివి



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లో అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలపటమే స్వర్ణాంధ్ర 2047 విజన్ అని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జివి ఆంజనేయులు తెలిపారు. స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ పై నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో శాసనసభ్యులుతో సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ , ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ,చీఫ్ విప్ జివి పాల్గొన్నారు. రాష్ట్రంలో అందరికీ ఆరోగ్యం, ఉద్యోగ, ఉపాధి, మహిళల ఆర్థిక అభివృద్ధి, రైతుల ఆదాయాన్ని పెంచుతూ సంపద, సంతోషం లక్ష్యంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్వర్ణాంధ్ర 2047 విజన్ తో ముందుకు వెళుతున్నారని, అధికారులందరూ సమన్వయంతో స్వర్ణాంధ్ర విజన్ కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శాసనసభ్యులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




**నమస్తే హైదరాబాద్ :** వలేటివారిపాలెం పోకూరి మాల్యాద్రి,మండలంలోని సింగమనేనిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగి%శీ%ది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శేషారెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ ఆప్షన్ ఇచ్చినారు కాబట్టి రైతు సేవా కేంద్రాలలో కొత్తగా పొలం చేయించుకున్న వాళు ళ అప్లై చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము అలాగే వివిధ పంటలలో విత్తన శుద్ధి చేసుకోవడం వలన కలిగే ఉపయోగాల గురించి తెలియ జేశారు.శనగ పంటలో ఒక కేజీ విత్తనానికి 10 గ్రాముల ట్రైకో ధర్మ వీరిడి విత్తన శుద్ధి చేసుకోవాలి, వరి పంటలలో ఒక కేజీ విత్తనానికి 10 గ్రాముల సూడోమోనాస్ అలాగే పచ్చి రొట్టె విత్తనాలు జనుము. జీలుగా . పిల్లి పెసరా భూమిలో వేసి దున్నుకున్నట్లయితే భూమిలో సేంద్రీయ కర్బన శాతం పెంచుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సహాయకులు . ప్రభు , రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య చేసిన అడ్డగోలు వ్యాఖ్యలను ఖండించిన ఆర్ కృష్ణయ్య బీసీ సంఘం డివిజన్ అధ్యక్షుడు కాసాని శివ

**నమస్తే హైదరాబాద్ :** కోదాడ, హుజూర్నగర్ అభివృద్ధి ప్రదాతలు ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య చేసిన వ్యాఖ్యలను ఖండించిన ఆర్ కృష్ణయ్య బీసీ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు కాసాని శివ.

ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే 2000 కోట్ల నిధులతో జంట నియోజకవర్గాలను సమగ్రంగా అభివృద్ధి చేసినటువంటి ప్రజా నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మరియు ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారి గురించి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అవాకులు, చవాకులకు తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక

మాజీ ఎమ్మెల్యే అవినీతిపరుడైన బొల్లం మల్లయ్య యాదవ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆర్ కృష్ణయ్య బీసీ సంఘ డివిజన్ అధ్యక్షులు కాసాని శివ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మల్లయ్య యాదవ్ హాయంలో కోదాడ గంజాయికి అడ్డగా మారిందని, సివిల్ దందాలు, సెటిల్మెంట్లు, లిక్కర్ మాఫియా, ఒకటేమిటి ఇంకా చెప్పుకోలేని అరాచకాలు చేసి, ప్రజలను పూర్తిగా అశాంతికి గురి చేసి నియోజకవర్గాన్ని అస్తవ్యస్తం చేశారని, ఆయన అన్నారు. మళ్ళీ ఇన్నాళ్లకు ఉత్తమ్ పద్మావతి ఆధ్వర్యంలో ప్రజాపాలన, శాంతిస్థాపన జరిగిందని ప్రజలు ప్రశాంతంగా ఎవరి పని వారు చేసుకుంటున్నారని ఎక్కడ కూడా ఎటువంటి దందాలు, సెటిల్మెంటులు, గంజాయి, లేదని గంజాయి రహిత కోదాడగా తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యే పద్మావతి గారికి దక్కుతుందని, అనతి కాలంలోనే 2000 కోట్లతో అభివృద్ధి చేసి మన తెలంగాణ రాష్ట్రంలోనే రాష్ట్రంలోని ఈ రెండు నియోజకవర్గాలను అగ్రస్థానంలో నిలిపి ఆదర్శప్రాయంగా నిలబెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారిని గురించి ఇలాంటి దుష్ప్రచారని చేయకుండా మానుకోవాలని హితవు పలికారు. ఇక మీదట వారి గురించి ఏమైనా అవాకులు, చవాకులు, పేలితే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు.



# మాదకద్రవ్యాలను నివారించడమే మా లక్ష్యం....

## చీరాల రూరల్ సీఎం శేషగిరిరావు




**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం మండలంలోని మెయిన్ సెంటర్ నందు మంగళవారం ఉదయం బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేనుసారం చీరాల రూరల్ సి ఐ శేషగిరి రావు మరియు వేటపాలెం ఎస్ ఐ జనార్ధన్ ఆధ్వర్యంలో మెయిన్ సెంటర్ నందు మాదకద్రవ్యాల నిర్మూలన గురించి పట్టణంలో ఉన్నటువంటి ఆటో డ్రైవర్లకు స్థానిక ప్రజలకు విద్యార్థులకు పాదచారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నివారించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. చాలామంది యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని, తల్లితండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారి నడవడికను గుర్తించాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా విద్యార్థులు, చిన్నారులు మాదక ద్రవ్యాలు సేవిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 1972 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. తమ పిల్లలు కాదుగా తమకు ఎందుకులే అనుకునే భావనతో ప్రజలు ఉండవద్దని రానున్న రోజుల్లో తమ పిల్లలు కూడా డ్రగ్స్ కు అలవాటై ఇబ్బంది పడితే ఆ బాధలు తెలుస్తాయన్నారు. ఇప్పటికే అనేకమందిని గుర్తించి ఈగల్ టీం ఆధ్వర్యంలో వారికి కౌన్సిలింగ్ చేసి యువతలో మార్పు తీసుకు వస్తున్నామని, లేదా రేహెబిటేషన్ సెంటర్ చిన్నగంజముకు తరలిస్తాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# మహిళలపై వ్యక్తిగత విమర్శలు శోచనీయం.. ఏం ఎల్ ఏ కావ్య కృష్ణారెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై వైసీపీ నేత ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఖండించారు. కావలి టిడిపి కార్యాలయంలో ఆయన మంగళవారం
మీడియాతో మాట్లాడుతవైసీపీ నేతలు విష సంస్కృతిని నెల్లూరుకు పరిచయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రసన్నకుమార్ రెడ్డి నల్లపురెడ్డి కుటుంబానికి కళంకం తెచ్చారని తీవ్రంగా విమర్శించారు.అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేయడం దారుణం. ప్రజాప్రతినిధులుగా ఇలాంటి భాష ఉపయోగిస్తారా?"వైసీపీ అధినేత జగన్ లక్షణాలే నియోజకవర్గాల్లో నేతలు అనుసరిస్తున్నారని మండిపడ్డారు.వేమిరెడ్డి కుటుంబం సేవా కార్యక్రమాలతో ప్రజలకు ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు.అయితే, అలాంటి కుటుంబంపై ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు సహించరని హెచ్చరించారు."దేవతలా పూజించాల్సిన ఆడవాళ్లపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం నీచాతినీచం'' అని వ్యాఖ్యానించిన దగుమాటి,"తల్లిని, చెల్లిని గాలికి వదిలేసిన జగన్, ఇప్పుడు మహిళలపై కించపరిచే వ్యాఖ్యలకు ప్రోత్సాహం ఇస్తున్నట్టు కనిపిస్తోంది" అంటూ మండిపడ్డారు.వైసీపీ నేతలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం ఉన్నదని,ఇలాంటి నేతలను ప్రజలే తిరస్కరిస్తారని స్పష్టం చేశారు.కూటమి శ్రేణులంతా వేమిరెడ్డి దంపతుల వెనక ఉన్నాయని తెలిపారు.రాజకీయ విమర్శలు సవ్యంగా ఉండాలే కానీ, వ్యక్తిగత విషయాల్లోకి వెళ్లి అసభ్య పదజాలం వాడడం అసహ్యకరమని తీవ్రంగా హెచ్చరించారు.ప్రసన్న కుమార్ రెడ్డి తన పదజాలాన్ని అదుపులో పెట్టుకోవాలని సూచించారు

# విద్యార్థులకు ప్లేట్లు,నోటు పుస్తకముల పంపిణీ

**నమస్తే హైదరాబాద్ :** నాగ బ్రహ్మం,చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం.. అనే నినాదంతో మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు సహకారంతోమండలం లోని మాల్యాద్రి కాలనీలోని ప్రభుత్వ పాఠశాల , విక్కిరాల పేటలోని హెచ్.పి. పాఠశాలలోని విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిల్స్, నోటు పుస్తకములు,బోధనా సామాగ్రిని అంద జేశారు. ఈ సందర్భంగా రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి గౌతమ్ శివతేజ వారి మిత్ర బృందం కలిసి చిన్న వయసు నుంచే మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిళ్లు, విద్యా సామాగ్రిని అందజేయటం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఇలాగే మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మేక్ ఏ చేంజ్ సొసైటీ సభ్యులు పి.గౌతమ్ శివ తేజ, స్రవంతి, మాల్యాద్రి కాలనీ ఉపాధ్యాయురాలు జె. పద్మ, విక్కిరాలపేట ఉపాధ్యాయులు షేక్. బడే సాహెబ్ పాల్గొన్నారు.

# సినిమా



## ఎవరో గుర్తు పట్టారా?

తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ.. ఇలా భాషతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తోంది అందాల తార. ముఖ్యంగా ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల తీయాలంటే ఈ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఉండాల్సిందే. మొదట టాలీవుడ్, ఆ తర్వాత కోలీవుడ్, ఆపై బాలీవుడ్.. ఇలా అన్ని చిత్ర పరిశ్రమల్లోనూ ఇప్పుడే ఈ హీరోయిన్ కే క్రేజ్, డిమాండ్ ఎక్కువగా ఉంది. నిజం చెప్పాలంటే.. ప్రస్తుతం ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో ది మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ ఈ బ్యూటీనే అని చెప్పవచ్చు. నిత్యం సినిమా షూటింగులతో బిజీగా ఉండే ఈ అందాల తార అప్పుడప్పుడూ ప్రతిష్టాత్మక మ్యాగజైన్‌ల కవర్ పేజీలపై కూడా కనిపిస్తోంది. అలా తాజాగా 'డర్టీ కట్ 25' మ్యాగజైన్ కవర్ కోసం ఈ అందాల తార చేసిన ఫోటోషూట్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇందులో హీరోయిన్ గెటప్ చాలా డిఫరెంట్ గా ఉంది. ఇందులో ఆమె ఎర్రటి లిప్ స్టిక్ వేసుకుని కనిపించింది. అలాగే హెయిర్ స్టైల్ కూడా డిఫరెంట్ గా ఉంది. చాలా మంది సినీ అభిమానులు, నెటిజన్లకు ఈ గెటప్ బాగా నచ్చుతోంది. నటి అమలా పాల్ కూడా ఈ లుక్ చూసి ముగ్ధురాలైంది. అదే సమయంలో కొందరు మాత్రం పెదవి విరుస్తున్నారు. నెగెటివ్ కామెంట్లు పెడుతున్నారు. మరి ఈ బ్యూటీ ఎవరో గుర్తు పట్టారా? తను మరెవరో కాదు ఇటీవల కుబేరతో మరో బ్లాక్ బస్టర్ ను ఖాతాలో వేసుకన్నరష్మిక మందన్నా.

రష్మిక మందన్న ఇప్పటికే చాలా ఫోటోషూట్లు చేసింది. కానీ ఈ గెటప్‌లో కనిపించడం ఇదే తొలిసారి. కాబట్టి అభిమానులు దీనిని కాస్త ఆశ్చర్యంగా చూస్తున్నారు. ఫ్యాషన్ సంబంధిత మ్యాగజైన్ 'డర్టీ కట్ 25' కోసం రష్మిక ఇలా కనిపించింది. సినీ పరిశ్రమలో రష్మిక సాధించిన విజయాలను ఈ మ్యాగజైన్ లో ప్రత్యేకంగా ప్రశంసించారు. కాగా ఇటీవల రష్మిక అనుకోకుండా ఓ వివాదంలో చిక్కుకుంది. కొడగు నుంచి సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన తొలి నటి తానేనని ఆమె చెప్పింది. దీనిని చాలా మంది తప్పు పట్టారు. ప్రేమ, హర్షిక పూనాచ, శ్వేత చంగప్ప, అశ్విని నాచప్ప వంటి ప్రముఖులు రష్మిక కంటే ముందే చిత్ర పరిశ్రమలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.




## గోల్డెన్ వాటర్.. అమృతం కన్నా పవర్‌ఫుల్.. ఓ గ్లాసుడు తాగితే ఈ సమస్యలన్నీ బలాదూరే..



ఉదయం తీసుకునే మొదటి ఆహారం లేదా పానీయం.. మీ ఆరోగ్యం భవిష్యత్తులో ఎలా ఉంటుందో నిర్ణయిస్తుంది. మీరు ఖాళీ కడుపుతో ఆరోగ్యకరమైన ఆహారం తిన్నా.. లేదా పానీయం తాగినా మీరు రోజంతా చురుగ్గా ఉంటారు.. కానీ మీరు మీ రోజును జంక్ ఫుడ్ లేదా అనారోగ్యకరమైన పానీయాలు, పదార్థాలతో ప్రారంభిస్తే, వ్యాధులు వెంటనే చుట్టుముడుతాయి.. కానీ ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే ఆరోగ్యకరమైన ఆహారం అంటే ఏమిటి.. ఆరోగ్యకరమైన పదార్థాలను ఎలా తీసుకోవాలి.. అనే దానిపై తరచూ సందేహం ఏర్పడుతుంటుంది.. అయితే.. తేలికైన పానీయాలు, ఆహారం అన్ని ఆరోగ్యానికి మంచివేనని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. ప్రకృతి ప్రసాదించిన మొక్కలు, సహజ పదార్థాలు మన శరీరానికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి.. అలాగే.. ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఈ కథనంలో పసుపు నీరు ప్రయోజనాలు ఏంటి..? ఖాళీ కడుపుతో తీసుకుంటే.. శరీరానికి ఎలాంటి ప్రయోజనం చేకూరుస్తుంది..? అనే వివరాలను తెలుసుకుందాం..

పసుపు అనేది భారతీయ వంటశాలలలో ఉపయోగించే ఒక సాధారణమైన పదార్థంగా భావిస్తారు.. కానీ పసుపు చాలా శక్తివంతమైన మసాలా దినుసు.. దీనిలో ఉండే కర్కుమిన్ శాస్త్రీయంగా యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, రోగనిరోధక శక్తిని పెంచేదిగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పసుపును ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటితో తీసుకుంటే, దాని ప్రయోజనాలు మరింత పెరుగుతాయి. ఆయుర్వేదం %–% సైన్స్ రెండూ పసుపు నీరు ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుందని ధృవీకరిస్తున్నాయి. ఢిల్లీ ప్రభుత్వ ఆయుర్వేద విభాగంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.పి. పరాశర్.. దీని గురించి ప్రయోజనాలతోపాటు.. ఎన్నో విషయాలను చెప్పారు .

**శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది**

గోరువెచ్చని పసుపు నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. జీవక్రియను చురుగ్గా ఉంచుతుంది. ఉదయాన్నే దీన్ని తాగడం వల్ల మీరు రోజంతా తేలికగా ఉన్నట్లు అనిపిస్తుంది.

**జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది**

పసుపులో ఉండే లక్షణాలు జీర్ణ ఎంజైమ్‌లను సక్రియం చేస్తాయి.. ఇది ఆహారాన్ని త్వరగా, సరిగ్గా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్, మలబద్ధకం, ఆమ్లత్వం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ప్రేగులను శుభ్రపరచడంలో కూడా సహాయపడుతుంది.

**రోగనిరోధక వ్యవస్థను పెంచుతుంది**

పసుపులో ఉండే కుర్కుమిన్ శరీర రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇది బ్యాక్టీరియా %–% వైరస్లతో పోరాడటానికి సహాయపడుతుంది. పసుపు నీటిని రోజూ తాగడం వల్ల జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు నివారిస్తాయి.

**బరువు తగ్గడంలో సహాయపడుతుంది**

పసుపు జీవక్రియను వేగవంతం చేస్తుంది. కొవ్వు కణాలు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. గోరువెచ్చని నీరు, నిమ్మకాయతో కలిపి తీసుకుంటే, ఇది బొడ్డు కొవ్వు (బెల్లీ ఫ్యాట్) ను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

**చర్మాన్ని స్పష్టంగా %–% ప్రకాశవంతంగా చేస్తుంది**

పసుపులోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. ఇది చర్మాన్ని ప్రకాశవంతంగా ఉంచుతుంది. ఇది మొటిమలు, మచ్చలను వదిలించుకోవడానికి కూడా సహాయపడుతుంది. చర్మం సహజంగా మెరుస్తూ ఉంటుంది.

**వాపు %–% కీళ్ల నొప్పి నుండి ఉపశమనం**

పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కీళ్ల వాపు, ఆర్థ్రైటిస్, కండరాల నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తాయి. ఉదయం పసుపు నీరు తాగడం వల్ల శరీరంలో వాపు ప్రతిస్పందన తగ్గుతుంది.

**రక్తంలో చక్కెర %–% కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది**

పసుపును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యం అవుతాయని , చెడు కొలెస్ట్రాల్ (%ాణూ%) తగ్గుతుందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉండవచ్చు (కానీ వైద్యుడిని సంప్రదించడం అవసరం).

**శాస్త్రీయ కారణాలు ఏం చెబుతున్నాయి?**

జర్నల్ ఆఫ్ మెడిసినల్ ఫుడ్ ప్రకారం.. కర్కుమిన్ శరీరంలో మంటను కలిగించే ఎంజైమ్‌లను అడ్డుకుంటుంది. అదే సమయంలో, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (%చీ×న%) నివేదిక ప్రకారం పసుపులో యాంటీఆక్సిడెంట్, రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలు ఉన్నాయని, ఇవి క్యాన్సర్ %–% గుండె జబ్బులతో పోరాడటానికి సహాయపడతాయని పేర్కొంది. దీనితో పాటు, ఆయుర్వేద పరిశోధన కూడా పసుపును ''సహజ యాంటీబయాటిక్''గా పరిగణిస్తుంది. ఇది శరీరాన్ని లోపలి నుండి శుభ్రపరుస్తుంది.

**పసుపు నీటిని ఎలా తయారు చేయాలి?**

ఒక కప్పు గోరువెచ్చని నీటిలో అర టీస్పూన్ పసుపు పొడి (సేంద్రీయమైనది) కలపండి. మీకు కావాలంటే, నిమ్మరసం %–% చిటికెడు నల్ల మిరియాలు కూడా జోడించవచ్చు (నల్ల మిరియాలు కర్కుమిన్ ప్రభావాన్ని పెంచుతాయి). దీనితో పాటు, పచ్చి పసుపును నీటిలో గట్టిగా కలపండి. కొన్ని నిమిషాలు మరిగించి చల్లబరచండి. ఆ తర్వాత వడకట్టి త్రాగండి.

**ఎలా త్రాగాలి:**

దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో నెమ్మదిగా త్రాగాలి. తిన్న కనీసం 30 నిమిషాల తర్వాత తీసుకోండి.

**వైద్యుడిని సంప్రదించండి**

కొంతమందికి పసుపు అలెర్జీ కావచ్చునని డాక్టర్ పరాశర్ అంటున్నారు. అలాంటి వారితోపాటు.. ఏమైనా సమస్యలతో బాధపడుతుంటే.. వైద్యుల సలహా మేరకు మాత్రమే పసుపును తీసుకోవాలని సూచిస్తున్నారు.

## నిమ్మకాయ గింజలు పారేస్తున్నారా.. ఈ విషయాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..!

నిమ్మకాయలు అనేక ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు ఇందులో అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో, గుండె జబ్బుల ప్రమాద కారకాలను తగ్గించడంలో, మూత్రపిండాల్లో రాళ్లను నివారించడంలో, ఇనుము శోషణకు సహాయపడతాయి. అంతేకాకుండా, ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహించడంలో, కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే, చాలా మంది నిమ్మకాయలోని విత్తనాలు ఎందుకు పనికిరావని తీసిపడేస్తారు. అయితే, నిమ్మకాయ గింజలు కూడా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్నాయి.నిమ్మకాయ గింజలు యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్ సి వంటి ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటాయి. నిమ్మకాయ గింజల్లోని ఫ్లేవనాయిడ్లు,విటమిన్ సి వంటి యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వీటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. నిమ్మకాయ గింజల్లోని పోషకాలు చర్మం ఆరోగ్యంగా, మెరిసేలా



ఉంచడానికి సహాయపడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, నిమ్మకాయ గింజల్లోని పోషకాలు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఈ గింజలు జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడానికి ఉపయోగపడతాయి. కొన్ని పరిశోధనల ప్రకారం, నిమ్మకాయ గింజల్లోని పదార్థాలు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి.

## బుమ్రా తిరిగి వచ్చేస్తున్నాడు..

భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ రెండు మ్యాచ్‌ల తర్వాత 1-1తో సమంగా ఉంది. ఇప్పుడు మూడో టెస్ట్ మ్యాచ్ జూలై 10 నుంచి లార్డ్స్ మైదానంలో ప్రారంభం కానుంది. రెండో టెస్ట్ కోసం టీమిండియా తమ ప్లేయింగ్ ఎలెవన్‌లో మూడు కీలక మార్పులు చేసింది. ఇప్పుడు మూడో టెస్ట్‌కు కూడా తుది జట్టులో మార్పులు ఖాయం. ఎందుకంటే, కెప్టెన్ శుభమన్ గిల్ స్వయంగా జస్ ప్రీత్ బుమ్రా లార్డ్స్ టెస్ట్‌కు తిరిగి వస్తున్నాడని ప్రకటించాడు. మరి లార్డ్స్ టెస్ట్‌లో ఇరు జట్ల ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండవచ్చు, పిచ్ పరిస్థితి ఎలా ఉండబోతుందో తెలుసుకుందాం.

సోషల్ మీడియాలో లార్డ్స్ పిచ్ మొదటి ఫోటో బయటకు వచ్చింది. అందులో పిచ్‌పై చాలా గడ్డి కనిపించింది. ఒక మీడియా రిపోర్ట్ ప్రకారం.. లార్డ్స్ పిచ్‌ను ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా తయారుచేయవచ్చు. సాధారణంగా లార్డ్స్ పిచ్ మ్యాచ్ ప్రారంభంలో పేసర్లకు బాగా సహాయపడుతుంది. అయితే, నాలుగు, ఐదో రోజుల్లో బ్యాటింగ్ చేయడం కొద్దిగా ఈజీ అవుతుంది. ఇక్కడ మొదటి ఇన్నింగ్స్ సగటు స్కోర్ కేవలం 310 పరుగులు మాత్రమే.

భారత్, ఇంగ్లాండ్ మధ్య లార్డ్స్ మైదానంలో ఇప్పటివరకు మొత్తం 19 టెస్ట్ మ్యాచ్‌లు జరిగాయి. వీటిలో ఇంగ్లాండ్ 12 సార్లు గెలిచింది. టీమిండియా 3 సార్లు మాత్రమే విజయం సాధించింది. నాలుగు మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. భారత్‌కు శుభవార్త ఏమిటంటే.. లార్డ్స్ మైదానంలో గత మూడు మ్యాచ్‌లలో రెండింటిలో విజయం సాధించింది. చివరిసారిగా టీమిండియా ఈ మైదానంలో టెస్ట్ మ్యాచ్ ఆడినప్పుడు కేఎల్ రాహుల్ 129 పరుగులతో సెంచరీ చేశాడు. అయితే, భారత్‌కు ప్రతికూలత ఏమిటంటే, కెప్టెన్ శుభమన్ గిల్‌తో సహా చాలా మంది భారత ఆటగాళ్లు ఇప్పటివరకు లార్డ్స్ మైదానంలో ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఆడలేదు. ఇది మ్యాచ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది.

భారత్ ప్లేయింగ్ ఎలెవన్: యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్, శుభమన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్ ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్,

ఇంగ్లాండ్ ప్లేయింగ్ ఎలెవన్: జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఆలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, జామీ స్మిత్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), క్రిస్ వోక్స్, జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్, షోయెబ్ బషీర్,




## క్రికెట్ టీం కొనుగోలు చేసిన చాహల్ రూమర్డ్ గర్ల్ ఫ్రెండ్.

భారత క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్, ప్రముఖ రేడియో జాకీ, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ ఆర్జే మహవష్ కొంత కాలంగా వార్తల్లో నిలుస్తారు. మహవష్, చాహల్ మధ్య ఏదో ఉందని గత కొంత కాలంగా చర్చనీయాంశంగా మారింది. ఛాంపియన్స్ ట్రోఫీ, డిన్నర్ అవుటింగ్‌లు, ఒక యాడ్ షూట్‌తో సహా చాలాసార్లు వీరిద్దరూ కలిసి కనిపించారు. ఈ పరిణామాల మధ్య ఆర్జే మహవష్ క్రికెట్ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. ఆమె ఒక క్రికెట్ జట్టుకు యజమాని అయ్యారు.

ఆర్జే మహవష్ ఛాంపియన్స్ లీగ్ %ు%10 లో ఒక జట్టుకు సహ-యజమానిగా వాటా కొనుగోలు చేసింది. మహవష్ ఒక క్రికెట్ లీగ్‌లో పెట్టుబడి పెట్టడం ఇదే మొదటిసారి. అయితే, ఆమె జట్టు పేరు ఇంకా బయటపెట్టలేదు. ఛాంపియన్స్ లీగ్ %ు%10 అనేది అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన చాలా మంది స్టార్ ఆటగాళ్లు పాల్గొనే లీగ్. దీనితో పాటు లోకల్ టాలెంటుకు కూడా ఈ దిగ్గజాలతో ఆడే అవకాశం లభిస్తుంది. ఈ లీగ్ ఆగస్టు 22 నుండి 24 వరకు జరుగుతుంది. ఇందులో మొత్తం 8 జట్లు పాల్గొంటాయి.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..